ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# పాఠశాల విద్యా శాఖ

## DIET CET - 2011

### D.Ed. రెండు సంవత్సరాల కోర్సు 2011-2013లో ప్రవేశం కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష

**ప్రకటన**

దిగువ అర్హతలు కలిగిఉండి అర్హతా ప్రమాణాలు నెరవేర్చే అభ్యర్థుల నుండి 2011-12 మరియు 2012-13 విద్యా సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రభుత్వ డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (DIETs) మరియు ప్రైవేట్ ఎలిమెంటరీ టీచర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్‌లో ఆఫర్ చేయబడు రెండు సంవత్సరాల డిప్లమో ఇన్ ఎడ్యుకేషన్ (D.Ed)లో ప్రవేశం కోసం అభ్యర్థుల ఎంపికకై ఉమ్మడి ప్రవేశ పరీక్ష (CET) కొరకు నిర్ణీత నమూనాలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. **విద్యార్హతలు:** మొత్తంగా కనీసం 45% మార్కులతో BIE, AP వారి ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా BIE, APచే గుర్తింపు పొందిన తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. SC, ST మరియు శారీరక వికలాంగులైన అభ్యర్థుల విషయంలో మొత్తంగా కనీసం 40% మార్కులు గలవారు అర్హులు.

ఇంటర్మీడియెట్ వొకేషనల్ కోర్సు అభ్యర్థులు అర్హులు కారు.

మార్చి/ఏప్రిల్ 2011లో ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా తత్సమాన పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు కూడా DIET CET-2011 ప్రవేశ పరీక్షకు హాజరగుటకు అర్హులవుతారు. అయితే అడ్మిషన్ కౌన్సెలింగ్ సమయంలో వారు తమ పాస్ సర్టిఫికెట్ దాఖలుచేయాలనే షరతుకు లోబడి ఉంటాయి.

సంబంధిత మాధ్యమం (తెలుగు లేదా ఉర్దూ లేదా తమిళం)లో SSC/ఇంటర్ చదివిన లేదా SSC లేదా తత్సమాన పరీక్షలో ప్రథమ భాషగా తెలుగు లేదా ఉర్దూ లేదా తమిళం చదివిన లేదా ఇంటర్మీడియెట్‌లో పార్ట్-Iలో పై భాషలలో ఒకటిగా చదివినవారు సంబంధిత మాధ్యమంలో మాత్రమే సీట్ల కొరకు అర్హులు.

2. **వయో పరిమితి:** అభ్యర్థులు 01-09-2011 నాటికి 17 సంవత్సరాల వయస్సు నిండినవారై ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి లేదు.

3. **దరఖాస్తుల లభ్యత:** DIET CET - 2011 కొరకు నిర్ణీత ముద్రిత DIET CET - 2011 I.C.R. బయోడేటా ఫారం మరియు సూచనల బుక్‌లెట్‌ను స్వయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని హెడ్ పోస్టాఫీసులు మరియు ఇ-సేవా కేంద్రాల నుండి పొందవచ్చును. ప్రవేశ పరీక్ష ఫీజు మరియు రిజిస్ట్రేషన్ ఫీజుతో సహా ఒక్కొక్క దరఖాస్తు ఫారమ్ ధర రూ.200/- నగదుగా చెల్లించాలి.

4. **దరఖాస్తుల దాఖలు:** తగు విధంగా పూర్తి చేసిన I.C.R. ఫారమ్‌ను పోస్టు ద్వారా **కన్వీనర్, DIET CET-2011, కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, టెలిఫోన్ భవన్ ప్రక్కన, సైఫాబాద్, హైదరాబాద్-4**కు దాఖలు చేయాలి.

5. **షెడ్యూల్:**

| | | |
|---|---|---|
| 1. | అన్ని జిల్లాలలోని హెడ్ పోస్టాఫీసులు/అన్ని జిల్లాలలోని ఇ-సేవా కేంద్రాలలో దరఖాస్తుల అమ్మకానికి తేది | 01-03-2011 నుండి 02-04-2011 వరకు అన్ని పనిరోజులలో |
| 2. | పోస్టు ద్వారా కన్వీనర్, DIET CET-2011నకు పూర్తిచేసిన దరఖాస్తులు అందేందుకు ఆఖరి తేది | 08-04-2011న లేదా ఆలోగా |
| 3. | కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తేది | 24-04-2011 (ఆదివారం) (ఉ. 10.30 గం॥ నుండి మ. 12.30 గం॥ వరకు) |

D.Edలో ప్రవేశ పరీక్ష మరియు ప్రవేశ ప్రక్రియకు సంబంధించిన వివరాలు మరియు ఇతర సమాచారం దరఖాస్తు ఫారంతో సరఫరా చేయబడే "Instruction Booklet"లో ఇవ్వబడినవి.

సం/- పి. లక్ష్మారెడ్డి
కన్వీనర్ DIET CET-2011 &
RJDSE వరంగల్

సం/- ఆర్. సత్యనారాయణ
ఛైర్మన్, DIET CET-2011 &
C&DSE, A.P. హైదరాబాద్